RNI TELTEL/2024/89620

నేటి
ప్రతి క్షణం – ప్రజల కోసం
# శుభోదయ
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 340, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 15 - మార్చి - 2026 , వెల రూ.5/-

### ఫలించిన దౌత్యం.. హోర్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు


2లో

భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించారు ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది

### గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు


2లో

తిరువనంతపురం: దేశాన్ని ఎల్పీజీ కొరత అతలాకుతలం చేస్తోంది. వంట గ్యాస్ దొరక్క వందలాది హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడటంతో మరో పెను సంక్షోభం తెరపైకి వచ్చింది. ఉపాధి కోల్పోయిన వేలాది మంది వలస కార్మికులు తమ సొంత రాష్ట్రాలకు తిరుగుపయనం అవుతున్నారు. కేరళలోని హోటల్ రంగం ప్రధానంగా పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలపైనే ఆధారపడి నడుస్తోంది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ

### మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్.. త్వరలో భారత్‌కు వస్తానని సందేశం


2లో

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇండియా టుడే కాన్క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త,

## గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క


**భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైంది ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..**


2

హైదరాబాద్: బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష
- రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశాం
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు
- గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు


2లో

హైదరాబాద్, : గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఇవాళ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా

### యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదు


అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు

అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు.

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంద



2


2

### సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

### గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు


2లో

గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే

ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారు

ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు

### ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి


2

- తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు
- కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి
- మహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం.. గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!

**'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు**

- ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది
- 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలి
- మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం
- సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు


2లో

అమరావతి: ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి

### అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం


2లో

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది
- మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు
- శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.
- "ట్రిబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించు కోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం

### అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన


2

రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు

గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు

# ఫలించిన దౌత్యం..

## హోర్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు

ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ హోర్ముజ్ జలసంధిలో భారత నౌకలకు మార్గం సుగమమైంది. ఇప్పటికే రెండు ఎల్పీజీ నౌకలు ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన నేపథ్యంలో, మరిన్ని భారత ట్యాంకర్లు ఈ కీలక జలమార్గాన్ని దాటేందుకు సిద్ధంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు శనివారం తెలిపాయి. భారత నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పిస్తామని ఇరాన్ హామీ ఇవ్వడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల ఫలితంగా రవాణాకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ రంగ సంస్థ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు చమురు ట్యాంకర్లు ఇప్పటికే భారత్‌కు బయల్దేరాయి. మరో రెండు రోజుల్లో అవి ముంబై పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. 'శివాలిక్' నౌకకు భారత నౌకాదళం భద్రత కల్పిస్తోంది. 'నందా దేవి' నౌక 46,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో వస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) మార్చి 12 నాటి సమాచారం ప్రకారం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మొత్తం 28 భారత నౌకలు ఉన్నాయి. వీటిలో 778 మంది భారత సిబ్బంది ఉన్నారు. ఈ నౌకల్లో సుమారు 2.15 లక్షల టన్నుల ఎల్పీజీ, 4.15 లక్షల టన్నుల ఎల్ఎన్జీ, 17.5 లక్షల టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో 20 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించిన సంగతి తెలిసిందే.

## గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ దగ్గరపడుతుండటంతో వీరంతా ముందస్తుగానే ఇళ్లకు తరలి వెళుతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయానికి వారం ముందు వెళ్లే వీరు, ఇప్పుడు గ్యాస్ కొరత వల్ల హోటళ్లు మూతపడటంతో పనులు లేక ముందుగానే సొంతూళ్లకు తరలివెళ్లిపోతున్నారు. 'ఎల్పీజీ సంక్షోభం మధ్య చిన్న తరహా హోటల్ యజమానులు తమ సిబ్బందిని కాపాడుకోలేకపోతున్నారు. ఒక్కసారి వీరు తమ గ్రామాలకు వెళ్లే మళ్లీ రెండు మూడు నెలల వరకు తిరిగి రారు. ఇది కేరళలోని అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది' అని కేరళ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. జయపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలోని వలస కార్మికులలో సుమారు 50 శాతం మంది ఎన్నికలు జరగబోయే బెంగాల్, అస్సాం ప్రాంతాల వారేనని గణాంకాలు చెబుతున్నాయి. కొందరు యజమానులు గ్యాస్‌కు బదులు ఇతర ఇంధనాలను వాడుతూ పనివారిని ఆపే ప్రయత్నం చేస్తున్నా, పరిస్థితి ఆశాజనకంగా లేదు. తిరువనంతపురంలోని ప్రముఖ మాల్స్‌కు సిబ్బందిని సరఫరా చేసే ఏజెన్సీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. గతంలో 25 మంది పనిచేసే చోట ఇప్పుడు కేవలం ఐదుగురు మాత్రమే మిగిలారు. ప్రస్తుతానికి స్థానిక మహిళలతో పనులు కానిస్తున్నా, వలస కూలీలు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. గ్యాస్ సమస్య త్వరగా పరిష్కారం అయితేనే కేరళ ఆతిథ్య రంగం తిరిగి కోలుకునే అవకాశం ఉంది.

## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్..
## త్వరలో భారత్‌కు వస్తానని సందేశం

మొదటి పేజీ తరువాయి

ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. "నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోదీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి. ప్రధాని మోదీ ఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు. త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి" అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ రాజకీయాలపై చర్చ జరుగుతున్న ఈ సదస్సులో లూమర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్, మోదీ మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని ఈ సందేశం మరోసారి స్పష్టం చేసింది. గతంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఉన్న స్నేహం ప్రపంచవ్యాప్తంగా పలుమార్లు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 2020లో ట్రంప్ భారత పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షలాది మంది ప్రజల మధ్య నిర్వహించిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమం వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకుంటూ ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు
## ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే,
## కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు. మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

## గ్యాస్ సరఫరా, వినియోగంపై
## పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ... ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిఫైనరీలను ఆదేశించిందని, ప్రస్తుతం 10 నుంచి 20 శాతం వరకు ఉత్పత్తి మన దేశంలోనే జరుగుతోందని వెల్లడించారు. హోటల్ అసోసియేషన్లతో కూడా చర్చలు జరుపుతున్నామని, వారు బొగ్గుతో నడిచే తందూరి బట్టీల వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారని చెప్పారు. సోలార్ కుకింగ్ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ప్రధాన ఆలయాల్లో ఇప్పటికే స్టీమ్ కుకింగ్ అమలులో ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆర్‌టీజీఎస్ ద్వారా అన్ని బృందాలతో సమావేశమై గ్యాస్ సరఫరా పరిస్థితిని సమీక్షించనున్నారని వెల్లడించారు. అధిక ధరలు వసూలు చేసే హోటళ్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..

ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు.. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన YourStory సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి




రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు. అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి మండిపడ్డారు. తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని చెప్పారు. హహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించారో అందరికీ తెలుసని లక్ష్మీపార్వతి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే మహిళలకు న్యాయం జరిగిందని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడు సిగ్గుమాలిన నాయకుడని ఆమె మండిపడ్డారు. 'రాష్ట్రం అత్యాచారాల ఆంధ్రప్రదేశ్ గా మారిపోయింది. కొందరు ఎమ్మెల్యేలు కూడా మహిళలపై దారుణాలకు పాల్పడటం సిగ్గుచేటు. పాపాలను పంచుకోవటంలో జనసేన కూడా భాగం పంచుకుంటోంది. పోలీసులను పనికిమాలిన వారిగా మార్చేశారు. కిరణ్ రాయల్, అరవ శ్రీధర్, కోనేటి ఆదిమూలం, నసీర్ అహ్మద్, కూన రవికుమార్.. ఇలా చెప్పుకుంటే ఎంతోమంది మహిళలను వేధించారు. దేవుడే లేడన్న చంద్రబాబు సీఎం అయ్యారు. పూజ దీపం దగ్గర సిగరెట్ ముట్టిస్తాడంటూ తన తండ్రి గురించి చెప్పిన పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఇలాంటి వారి చేతిలో రాష్ట్రం అధోగతి పాలవుతోంది. మహిళలకు అన్యాయం చేసిన వారు ఏమయ్యారో చరిత్ర చూస్తే తెలుస్తుంది. చంద్రబాబు మహిళలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పుడు మేకతోలు కప్పుకుని స్తోత్రాలు మాట్లాడవద్దు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడి వీడియోలు బయటకు వస్తే ఏం చర్యలు తీసుకున్నారు? ఒక మహిళ స్వయంగా లేఖ రాసినా చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదు? దేవునితో కూడా ఆటలు ఆడుకోవటం సరికాదు. జగన్ హయాంలో దిశ యాప్, దిశా పీఎస్ లు ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించారు. ఇలాంటి మేలు చేయటం చంద్రబాబు చరిత్రలో లేదు. ప్రజలు ఎంత అసహ్యించుకుంటున్నారో బయటకు వస్తే తెలుస్తుంది. ఆడపిల్లలను స్కూల్‌కి పంపాలన్నా కూడా ఇప్పుడు పేరెంట్స్ భయపడుతున్నారు.

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం..
## గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!




మొదటి పేజీ తరువాయి

నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## అప్పర్ కృష్ణా ప్రాజెక్టు
## ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం



ఢిల్లీ: అప్పర్ కృష్ణా జలాల ప్రాజెక్టు (యూకేపీ) మూడో దశ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు, దానికి సంబంధించిన భూసేకరణను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై కేంద్రం తమ నుంచి వివరణ కోరిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఏపీ వైఖరికి వ్యతిరేకంగా తమ వాదనను ఢిల్లీలో బలంగా వినిపిస్తామని శివకుమార్ స్పష్టం చేశారు. "ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించుకోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. ఇప్పటికే సుమారు రూ. 26,000 కోట్ల విలువైన పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతానికి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచే ఆలోచన లేదు. కేవలం మా వాటా నీటిని వాడుకోవడానికే ప్రయత్నిస్తుంటే, దానికి కూడా ఏపీ అభ్యంతరం చెప్పడం సరికాదు'' అని ఆయన అన్నారు. ఇదే సమయంలో, తుంగభద్ర డ్యాం నుంచి కర్ణాటకకు చెందిన సుమారు 30 టీఎంసీల నీరు వృథాగా పోతోందని, ఈ వృథాను అరికట్టేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం సహకరించడం లేదని శివకుమార్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై చర్చించి, కేంద్రంపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని ఖరారు చేసేందుకు తాను, మంత్రులు హెచ్.కే. పాటిల్, ఎం.బి. పాటిల్, బోసరాజులతో కలిసి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు ఆయన వివరించారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఎంపీలతో ఈ సమావేశం జరగనుంది.

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై
## మంత్రి నారాయణ కీలక ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతి పరిధిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులతో కలిసి నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గ్రామ కంఠాల బయట ఏ తరహా అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయో, గ్రామాల్లో కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ వ్యవస్థ, ఎల్ఈడీ వీధి దీపాలు, నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని... పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల నివాస భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, 2027 జూన్ నాటికి 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ భవనాలు 2028 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని వివరించారు. నిన్ననే ఉండవల్లి వద్ద స్టీల్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన మంత్రి, నేడు నేరుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం విశేషం.

## బండి సంజయ్ పాదయాత్రలో... డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా తేనెటీగలు దాడి చేశాయి. 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామడుగు మండలం కోన్‌రావుపేట సమీపంలో పాదయాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు పలువురు అభిమానులు డ్రోన్ ఎగురవేశారు. అది పక్కనే ఉన్న చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు తగిలింది. దీంతో తేనెటీగలు లేచి, పలువురు కార్యకర్తలపై దాడి చేశాయి. తేనెటీగల దాడితో కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం వైద్యులు బండి సంజయ్‌కి రొటీన్ వైద్య పరీక్షలు చేశారు. ఆ తర్వాత పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. ఈ అంజన్న ఆశీర్వాద యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్లు కొనసాగుతుంది. ఉదయం ప్రారంభమైన ఈ యాత్ర సాయంత్రానికి చేరుకుంటుంది.

## కీలక రంగాల్లో భాగస్వామిగా తెలంగాణ..
## టాంజానియా బృందంతో మంత్రి

హైదరాబాద్: డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింట్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలెప్మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. 'తెలంగాణ - టాంజానియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. 'మీ సేవ' ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, 'వీ హబ్' మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక 'నాలెడ్జ్ పార్ట్నర్'గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 'డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే.. తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం' అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో - హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రతిభా రెడ్డి వెంకట్ రాంరెడ్డిల వివాహం



శామీర్ పేట , మార్చి 14:దేవరయాంజాల్‌కు చెందిన భీమిడి బాల్ రెడ్డి మేనమామ సింగాపురం ధర్మన్ రెడ్డి కుమార్తె ప్రతిభా రెడ్డి వెంకట్ రాంరెడ్డిల వివాహం శామీర్పేట మండలం అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కోలన్ హనుమంతు రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్ గౌడ్ తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## పదవ తరగతి పలు పరీక్షల కేంద్రాలపై నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నారాయణఖేడ్ మార్చి 14 నేటి శుభోదయ ప్రతినిధి:పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు2026 విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నేపథ్యంలో నారాయణఖేడ్ పట్టణంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి పరీక్ష కేంద్రాలను శనివారం ఆకస్మిక తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బ్రిలియంట్ హైస్కూల్ మరియు ఈతక్షశిలా పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, ఫ్యాన్ లు మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పరీక్షా గదుల లో కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు ఉండాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ప్రశ్నాపత్రాల భద్రపరచడం, పరీక్షా నిర్వహణలో పారదర్శకత పాటించడం వంటి అంశాలపై కూడా సిబ్బందికి సూచనలు ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు వారికి సహకరించాలని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమం లో సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. చిన్నంబావి మండల కేంద్రం లో అక్రమార్కులు మహా వృక్షాలు నరికివేత

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



శామీర్ పేట,మార్చి 14:మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూంకుంటలో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రభుత్వం తరఫున ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న 'రంజాన్ తోఫా' దుస్తుల కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక మజీద్ వద్ద మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ బాబా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజనాల శ్రీధర్ రెడ్డి హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా దుస్తుల కిట్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలతో ఈ నెలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ముస్లిం సోదరుల పండుగను ఆనందంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫా కిట్లను అందజేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమజాద్ ఖాన్, అప్సర్ బేగ్, షేక్ నవాబ్, తహేర్, అన్వర్ బేగ్, మున్వర్ బేగ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.


## మార్కెట్ యార్డ్ లో ధాన్యానికి రక్షణగా సిసి కెమెరాలు ఏర్పాటు ఏ ఎమ్ సి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్



నేటి శుభోదయ వికారాబాద్ 14మార్చి :వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు వివిధ ప్రాంతాల నుండి రైతులు తమ పొలాల్లో పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు పెద్ద ఎత్తున వస్తుంటారు. ఈ సందర్భంగా రైతులు యార్డులో తాత్కాలికంగా నిల్వ ఉంచే ధాన్యానికి భద్రత కల్పించేందుకు మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రేన్ మర్చంట్ కమిషన్ ఏజెంట్ల విజ్ఞప్తి మేరకు రైతుల సౌకర్యార్థం దాదాపు 40 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ కెమెరాల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఆయన మార్కెట్ యార్డులో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సెక్రటరీ ఫాసియొద్దీన్, గ్రేన్ మర్చంట్ కమిషన్ ఏజెంట్ అధ్యక్షుడు మరియు కౌన్సిలర్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్‌తో పాటు సిబ్బంది సాయి కుమార్, రాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్ర లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.

### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటి శుభోదయ)మార్చి14.:సిరికొండ మండల కేంద్రంలో గల కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ లబ్ధిదారులకు శనివారం డిచ్ పల్లి మండల కేంద్రంలో గల ఖచీ= గార్డెన్ లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి చేతుల మీదుగ లబ్ధిదారులు బెజ్జవరం అపర్ణమమత, బాదవత్ సులోచన గీని, మంగలి శ్రీయ గంగామణి, మలవత్ మౌనిక జ్యోతి, కొలిప్యాక రాజమణిగంగు, ఒక్కరికి ఒక లక్ష నూట పదహారు (100116/-)గల మొత్తం ఐదు లక్షల ఐదు వందలఎనభై (5,00580/-) విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగినది. లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సిరికొండ గ్రామ ఉపసర్పంచ్ గ్యామ శోభన్, గ్రామశాఖ అధ్యక్షులు దిగంబర్, మరియు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రాము, మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేగం సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## వేముల ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### నంది కంటి శ్రీధర్



మల్కాజిగిరి , మార్చి 14:మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రశాంత్ రెడ్డి దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పేద కుటుంబాలకు అండగా ఉంటా పుస్తెమెట్టలు బహుకరించిన ఏర్పుల సరిత గణేష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మనసాన్ పల్లి గ్రామంలో.. 8వ వార్డు సభ్యులు ఏర్పుల సరిత గణేష్ ఎద్దు వెంకటమ్మ కిష్టయ్య కూతురి పెళ్లి సందర్భంగా తన వంతు సహాయంగా పుస్తె మెట్టెలు బహుకరించినట్టు తెలియజేశారు ఏ ఆడ కూతురికి ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఏర్పుల మైసయ్య సంఘం ఇస్తారి, సంఘం యాదయ్య, కిష్టమ్మ జగదాంబ యాదమ్మ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు

**ఉపాధి హామీ పథకాన్ని పోరాటాలతో కాపాడుకుందాం**

**ఉపాధి హామీ కూలీల ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయాలి**

**ఉపాధి హామీ కూలీలకు బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి**

**ఈనెల 16వ తేదీన ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా**

**సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట మార్చి 14 నేటి శుభోదయ ప్రతినిధి :గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఈ పథకాన్ని పోరాటాలతో కాపాడుకోవాలని, కూలీలకు నష్టం చేసే ఫోటో క్యాప్చర్ వెంటనే రద్దు చేయాలని. పెండింగ్ లో ఉన్న కూలీని తక్షణమే ఇవ్వాలని. ఈనెల 16వ తేదీన ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి జ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు ఈరోజు సదాశివపేట మండలం పెద్దాపూర్ నాగ్సన్పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సిపిఎం పార్టీ బృందం పర్యటించింది.ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కుట్రలు పెద్ద ఎత్తున చేస్తుందని అన్నారు ఉపాధి కూలీలకు ఫోటో క్యాప్చర్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వార వారం చెల్లించవలసిన కూలీ డబ్బులు ఆరువారాలైన డబ్బులు చెల్లించలేదని అన్నారు కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పని దినాలు పెంచుతున్నమని ప్రగల్భల్ పలుకుతుందని అన్నారు బడ్జెట్లో నిధులు తగ్గించి ఏరకంగా పని దినాలు పెంచుతారని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకానికి కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు కేటాయింపు ఉండేదని. విబి జి రామ్ జి చట్టం తేవడంతో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధుల కేటాయింపు ఉండాలని రాష్ట్రాల మీద పెద్ద ఎత్తున భారం వేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే కుట్రలోనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 16వ తేదీన సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు ఎస్ రమేష్ గౌడ్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నంబావి మండల కేంద్రం లో అక్రమార్కులు మహా వృక్షాలు నరికివేత

**మండల పరిధిలో అక్రమ కలప రవాణాను ఆపేదెవరు**

**పలుమార్లు వార్తలు వచ్చిన పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ : వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని అక్రమ కలప రవాణా వ్యాపారం జోరుగా సాగుతుంది. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో రైస్ మిల్ దగ్గర రోడ్డుకు ఇరువైపులా ఉన్న మహావృక్షాలను నరికి వేయడం జరిగింది. ఈ మహా వృక్షాలు నరికివేతలో కొంతమంది దళారులు కలప అక్రమ వ్యాపారం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. గతంలో చిన్నంబావి మండల కేంద్రంలో ఎన్నో మహా వృక్షాలకు నరికి వేసిన సందర్భంలో ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా కేసులు నమోదు చేస్తాం అని చెప్పి ఈరోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకుపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోవడం జరుగుతుంది. ఇప్పటికైనా వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారులు చిన్నంబావి మండల కేంద్రంలో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మహావృక్షాలు అక్రమార్కుల నుండి కాపాడవలసినదిగా మండల ప్రజలు కోరుచున్నారు. ఈ రైస్ మిల్ దగ్గర మహావృక్షాలను నరికి వేసిన అక్రమార్కులు పక్కనే తహసిల్దార్ కార్యాలయం ఇటుపక్క పోలీస్ స్టేషన్ ఈ వృక్షాలను నరికివేస్తే ఈ రోజు వరకు ఎవరు కూడా ఈ సమస్య పైన ఏ అధికారులు కూడా చూచి చూడనట్టు వెళుతూనారే తప్ప ఎవరు కూడా స్పందించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలని, తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, ఈ చెట్లు మానవాళికి ఎంతో ఉపయోగమని, చెబుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రోడ్ల వెంట ప్రభుత్వ స్థలాలలో మొక్కలు పెంచుతూ ఆ మొక్కలను కాపాడుతుంటే, మరోపక్క ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల, అధికారులు ఎవరిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన, పెద్ద పెద్ద మహా వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కలప రవాణా చేస్తున్నారు. ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారుల అండ దండలతో అక్రమ కలప రవాణా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు నరకాలంటే ప్రభుత్వం పర్మిషన్ తీసుకోవాలి అలాగే 10 మొక్కలు నాటాలని చట్టం చెబుతున్నప్పటికీ అధికారుల కుమ్మక్కుతో పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కల్ప రవాణ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపుగా 4 చెట్ల నుండి 5 చెట్లు వరకు నరుకుతూ డీసీఎంలలో, ట్రాక్టర్లలో దర్జాగా లోడ్ చేసుకొని వెళుతున్నారు. ఇదేమిటి అని వ్యాపారులను స్థానికులు ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారుల మామూలు ఇచ్చి నడిపిస్తున్నామని బదిలిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చెట్లు నరుకుతున్న, నరికేస్తున్న ఏజెంట్ల పైన, వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని చిన్నంబావి మండల స్థానికులు ఆరోపిస్తున్నారు

## ప్రత్యేక అవసరాల పిల్లల ఉపాధ్యాయులకు ఘన సత్కారం

### పఠాన్ ఉమర్ ఖాన్





నేరేడ్ మెట్, మార్చి 14:ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించేందుకు యువార్డ్ తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఎన్జీవోస్ వర్కింగ్ ఫర్ ద చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం పఠాన్ ఉమర్ ఖాన్ సమక్షములో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్థానిక హెలెన్ కెల్లర్స్ కళాశాల సిల్వర్ జూబ్లీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య, పీఎస్ఎన్ రాజు, జాజుల అంజయ్య పాల్గొన్నారు. యువార్డ్ స్టేట్ ఫెడరేషన్ చైర్మన్ పఠాన్ ఉమర్ ఖాన్ విశిష్ట అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రత్యేక పాఠశాలల్లో సేవలందిస్తున్న దాదాపు 60 మంది మహిళా ఉపాధ్యాయులను మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అవార్డులను డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలందిస్తున్న ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. తల్లిగా, భార్యగా, ఉద్యోగిగా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రత్యేక విద్యార్థులకు ప్రేమతో విద్యాబోధన చేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులకు ధైర్యం నింపుతూ సమాజంలో చైతన్యం కలిగించే విధంగా మహిళా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.అనంతరం పఠాన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ సంస్థను నాలుగు దశాబ్దాలుగా అభివృద్ధి పథంలో నడిపించడంలో తన తల్లి టీచర్ రమీజాబీ, తన అర్ధాంగి సహకారం ఎంతో ఉన్నదన్నారు. ప్రతి పురుషుడి విజయానికి మహిళల ప్రోత్సాహం ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ అధ్యక్షుడు లెనిన్ బాబు, కార్యదర్శి రాజేందర్, ఖజాంచి శ్రీధర్, గుంజా వెంకట్రావు, గౌస్ ముద్దిన్, సబ్బ రాజేందర్, యువార్డ్ సీఈఓ రాజ్ కుమార్, పాపారావు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి క్లబ్ అధికారిక పర్యటన నిర్వహించి 202526 లయన్స్ సంవత్సరంలో క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను తెలుసుకుని క్లబ్ నాయకత్వాన్ని అభినందించారు. కార్యక్రమం సందర్భంగా హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మన్ పఠాన్ ఉమర్ ఖాన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.





## నర్సరీ సందర్శించిన ఎంపిడిఓ, పంచాయతి పాలక వర్గ సభ్యులు



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 99 రోజుల పాటు చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నర్సరీల నిర్వహణ, పచ్చదనం పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించి నర్సరీ లో కొత్త మొక్కల పెంపకం, దానికి తగ్గ వనరుల గురించి దమ్మపేట గ్రామ పంచాయతీ నర్సరీను ఎంపిడిఓ రవీందర్ రెడ్డి శనివారం తనిఖీ చేసి, సెక్రెటరీ, పంచాయతి పాలక వర్గ సభ్యులకు సూచనలు చేశారు. వేసవి కాలం నర్సరీలలో మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని, మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీళ్లు పట్టించాలని అన్నారు. పూల మొక్కలు గులాబీ, మందార, తంగేడు పండ్ల మొక్కలు చింత, వాకాయ, పనస, మరియు గానుగ, మునగ మొదలగు మొక్కలను పెంచుతున్న నర్సరిలో జామ, సపోట మొక్కలను కూడా పెంచాలని పాలక వర్గ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, సెక్రటరీ బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద పరిశీలించిన జోనల్ కమిషనర్ కుమారి చంద్రకళ

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక: 99 రోజుల యాక్షన్ ప్లాన్**





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలోని జల్ పల్లి సర్కిల్17 పరిధిలోని వివిధ వార్డుల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ మరియు జోనల్ కమిషనర్ కుమారి చంద్రకళ గారు 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న ఈ-వేస్ట్ మెగా కలెక్షన్ కార్యక్రమం మరియు రంజాన్ పండుగ నేపథ్యంలో జల్ పల్లి సర్కిల్17 పరిధిలోని ఈద్గాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లు మరియు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ బి. వెంకట్రామ్, డి ఈ ఈ (ఎస్ డబ్ల్యు ఎం ) ఇష్రత్ ఆయేషా తాన్వీర్, ఏఈ (ఎస్ డబ్ల్యు ఎం ) వినీత్, సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.బి. వెంకట్రామ్‌డిప్యూటీ కమిషనర్‌జల్ పల్లి సర్కిల్ 17 శంషాబాద్ జోన్, జిహెచ్ఎంసి

## వ్యవసాయ కార్మికుల ఉద్యమ (ఉధృతి) బలోపేతం కోసం ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభలు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి**

**సిరికొండ మండలం**





(నేటిశుభోదయ)మార్చి14.:సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.రామకృష్ణ మాట్లడుతు వ్యవసాయ కూలీలు, కార్మికులు అంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు చిన్నచూపు ఉంది అని, పూర్తిగ వ్యవసాయ కూలీలను విస్మరిస్తున్నాయి అన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వల్ల కూలీలకు పని దొరకక పస్తులు ఉంటు అన్నమో రామచంద్ర అంటు ఎదురు చూస్తున్నారు అన్నారు. ప్రధాని మోడీ కూలీల పొట్ట కొట్టడనికె ఉపాధిహామీ చట్టన్ని నిర్వీర్యం చేసారని, కూలీలు అంటేనే ప్రధాని మోడీకి చిన్నచూపు చూస్తూన్నరని అన్నారు. వికసిత్ భరత్ అంటున్న ప్రధాని మోడీ వ్యవసాయ కూలీల కోసం ఏ ఒక్క పథకం చెపట్టిన దాకల లేదున్నారు. తమ హక్కుల కోసం కూలీలు వీధుల్లోకి వచ్చి కొట్లడలని ఆయన పిలుపును ఇచ్చారు. కామారెడ్డిలో ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభ వ్యవసాయ కూలీలే కీలకంగ పని చేస్తున్న అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) తన తెలంగాణ రాష్ట్ర తొలి మహాసభలను మార్చి 24, 25 తేదిలల్లో నిర్వహించుకుంటున్నదని ఆయన తెలిపారు. ఇట్టి మహా సభలను 24వ తేదీన కామారెడ్డిలోని విక్లీ మార్కెట్ లో జరిగే బహిరంగ సభలో ఇల్లందులో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి.రంగారావు, నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్ లు ప్రసంగిస్తారు అన్నారు. రెండవ రోజు 25వ తేదీన, ప్రతినిధుల సభ మున్నూరు కాపు సంఘం కళ్యణమండపంలో జరగనున్నదని ఈ ప్రజప్రతినిధుల సభను ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి.పాపరావు ప్రారంభిస్తారు అన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి.విజయరామరాజు, సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచందర్ లు ప్రసంగిస్తరన్నారు అన్నారు. మహాసభలలో జరిగిన కార్యక్రమాల రిపోర్ట్స్ పై రివ్యూ, భవిష్యత్ కార్యక్రమలను రూపొందించడం, నూతన కార్యవర్గం ఎంపిక ఉంటుంది అన్నారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్, మండల నాయకులు ఎం.లింబాద్రి, ఇ.గంగాధర్, ఏఐపికెఎంఎస్. మండల నాయకులు కే.రామన్న, గట్టు కిరణ్, జె.రాజు, ఎస్.కె.రపిక్ , షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్
ఆదివారం - 15 - మార్చి- 2026

# సిరికొండ మండల్ రీల్స్ ఛలెంజ్ యువత మేలుకో - గంజాయి మానుకో

### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం




(నేటిశుభోదయ) మార్చి 14. :సిరికొండ మండలంలో యువతలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థలపై అవగాహన కల్పించేందుకు “సిరికొండ మండల్ రీల్స్ ఛాలెంజ్ యువత మేలుకో - గంజాయి మానుకో” అనే ప్రత్యేక కార్యక్రమన్ని హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్నారు. ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వార మండలంలోని అన్ని గ్రామల యువకులకు తమ ప్రతిభను ప్రదర్శించే అద్భుతమైన అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా యువత తమతమ గ్రామల సామాజిక, సాంస్కృతిక సంప్రదాయలు, పల్లె మనుషల జీవన విధానం, గ్రామ అభివృద్ధి వంటి అంశాలపై వీడియో రీల్స్ రూపొందించి పాల్గొనవచ్చు. గ్రామల అందాలు, రైతులు మరియు పంటలు, ఆలయలు, సంప్రదాయలు, పండుగలు వంటి ప్రత్యేకతలను వీడియోల రూపంలో చూపిస్తూ తమ గ్రామన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం ఈ కార్యక్రమం ద్వార లభిస్తుందాని అన్నారు. వీడియో నిబంధనల ప్రకారం రీల్ పొడవు ఐదు నిమిషాలకు మించకూడదు. వీడియోలో గంజాయి వంటి మత్తు పదార్థలను అరికట్టే సందేశంతో పాటు గ్రామ అందాలు, రైతులుపంటలు, ఆలయలు సంప్రదాయలు, గ్రామ అభివృద్ధి వంటి అంశాలు తప్పనిసరిగా ఉండాలి. ప్రఖ్యాత న్యాయనిర్ణేతల పరిశీలన ఆధారంగా ఉత్తమ వీడియోలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేయబడతాయి. ఈ కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండి తమ ప్రతిభను సమాజనికి ఉపయోగపడే విధంగా ప్రదర్శించాలని కోరారు.

# మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ శిక్షణ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, మార్చి -14 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ శిక్షణ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 16వ తేదీ నుండి పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్‌లో ప్రారంభం కానుంది. ప్రస్తుతం హెల్త్‌కేర్ రంగంలో మెడికల్ కోడింగ్, బిల్లింగ్‌కు మంచి డిమాండ్ ఉన్నందున జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఫార్మసీ, బయోటెక్నాలజీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కోర్సులో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.సంప్రదించవలసిన చిరునామా: టాస్క్ రీజినల్ సెంటర్ , పెద్దపల్లి ఫోన్ నంబర్: 9059506807శిక్షణకు హాజరు కావడం తప్పనిసరి అని, పూర్తి హాజరు ఉన్న విద్యార్థులకు మాత్రమే సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# గొర్రెగుట్ట శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ఏకాదశ(11)వ వార్షికోత్సవ ఆహ్వానం

### కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు




దమ్మపేట ప్రతినిధి దొడ్డా వినోద్ నేటి శుభోదయ-దమ్మపేట మండల పరిధిలో గల గొర్రెగుట్ట గ్రామంలో గల అతి పురాతనమైన స్వయంభు క్షేత్రముగా విరజిల్లుతున్న శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయా ఏకాదశ(11)వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి దివ్య కళ్యాణోత్సవం మరియు బ్రహ్మోత్సవములు నేటి నుంచి అనగా ఆదివారం 15/3/26 నుంచి 18/3/26 బుధవారం వరుకు నిర్వహించబడును అని 15 వ తారీకు ఆదివారం ఏకాదశి ఉదయం మంగల తోరణం అంకురారోహణం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పాలికాస్థాపనశీ, వైనతేయ పూజ సేవా కాలం, మహా నివేదన మహా మంత్రపుష్పం, అనంతరం సాయంత్రం వైనతేయ హోమం నిర్వహించబడునని మరుసటి రోజు 16వ తారీకు సోమవారం ద్వాదశి రోజున విశ్వక్సేన పూజ, గరుడ ధ్వజ పతకారోహణం, స్వామివారికి చందనోత్సవం, సహస్రనామఅర్చన, మహా నివేదన మహామంత్ర పుష్పం అనంతరం సాయంత్రం కరవలంబ నృసింహ కవచ హోమం నిర్వహించబడునని 17వ తారీకు మంగళవారం త్రయోదశి రోజున మంగళ స్నానాలు, నూతన వస్త్రాలంకరణ ఉదయం తొమ్మిది గంటల నుండి అంగరంగ వైభవంగా స్వామి వారి దివ్య శాంతి కళ్యాణ మహోత్సవం అనంతరం ఉదయం 11 గంటల నుండి మహా అన్నదాన( నారాయణ సేవ) కార్యక్రమం సాయంత్రం నరసింహ లక్ష్మీ మూల మంత్ర హోమం, 18 వ తారీకు బుధవారం చతుర్దశి రోజున ఉదయం 10 గంటల నుండి మహానృసింహ సుదర్శన హోమం పూర్ణహుతి నిర్వహించబడునని పై పూజ కార్యక్రమములన్నీ ఆలయ అర్చకులు చంద్రశేఖరాచార్యులు నిర్వహించబడునని ఆలయ ట్రస్టీ అడపా రామకృష్ణారావు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు



# వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి.

### వెల్మ భాస్కర్ రెడ్డి.

### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ) మార్చి 14. :సిరికొండ మండలం చీమన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి చెల్లెలు వివాహ వేడుకలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరువులకు ఆశీర్వదించాడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# రూరల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి

### - షాది ముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు.

### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ)మార్చి14.:సిరికొండ మండలంలోని సర్ పల్లి మరియు పెద్దవాల్గోట్ గ్రామాల లబ్ధిదారులకు శనివారం డిచ్ పల్లి మండలంలోని ఖచీ= గార్డెన్ లో రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ అందజేయడం జరిగింది. లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద వాల్గోట్ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, సర్ పల్లి సర్పంచ్ చందర్ నాయక్, ఉప సర్పంచ్ తలకట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ బీజేఆర్ చౌరస్తాలో డ్రైనేజ్ సమస్యలు ప్రజలకు పెరుగుతున్న ఇబ్బందులు

### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మురికికూపంగా బిజెర్ చౌరస్తా పైకప్పులేని మోరీలువాహనదారులకు ఇబ్బందులు

నేటి శుభోదయ వికారాబాద్ 14 మార్చి :వికారాబాద్ పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యలు తీవ్రంగా మారి ప్రజలకు పెద్ద ఎత్తున ఇబ్బందులు కలిగిస్తున్నాయి. చౌరస్తా పరిసరాల్లో ఉన్న కాల్వల్లో మురికినీరు నిల్వ ఉండటం వల్ల అవి మురికికూపంలా మారి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయి. రోజూ ఈ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు, వ్యాపారులు, పాదాచారులు ఈ పరిస్థితుల కారణంగా తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.ఇంకా బీజేఆర్ చౌరస్తా నుండి రామయ్యగూడ రోడ్ వరకు ఉన్న రహదారిలో డ్రైనేజ్ సమస్య మరింత తీవ్రమైంది. కాల్వల్లో పేరుకుపోయిన మురికిని తొలగించేందుకు అధికారులు మోరీల పైకప్పులను తొలగించినప్పటికీ వాటిని తిరిగి సరిగా ఏర్పాటు చేయలేదు. దీంతో రహదారి పక్కనే ఓపెన్‌గా ఉన్న డ్రైనేజ్ గుంటలు వాహనదారులు మరియు పాదాచారులకు ప్రమాదకరంగా మారాయి.ప్రత్యేకంగా అస్సాం బేకరి సమీపంలో డ్రైనేజ్ కాల్వకు సరైన సెక్యూరిటీ గోడలు లేదా రక్షణ ఏర్పాట్లు లేకపోవడం వల్ల




పలుమార్లు వాహనదారులు ప్రమాదవశాత్తు కాల్వలో పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రాత్రివేళల్లో లేదా వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అవగాహన ఉన్నప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో శాశ్వత పరిష్కారం చూపలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వలు పొంగిపోతే లేదా దుర్వాసన ఎక్కువైతే తాత్కాలికంగా శుభ్రపరిచే చర్యలు మాత్రమే తీసుకుంటున్నారని, కానీ సమస్యకు మూలంగా ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను పునర్నిర్మించడం లేదా రక్షణ ఏర్పాట్లు చేయడం వంటి స్థిరమైన చర్యలు





తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు.కాబట్టి పట్టణంలోని ఈ కీలక ప్రాంతంలో డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించి, మోరీలపై సురక్షితమైన పైకప్పులు ఏర్పాటు చేయడంతో పాటు రక్షణ గోడలు నిర్మించి శాశ్వత పరిష్కారం కల్పించాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు తగ్గి, ప్రమాదాలు కూడా నివారించవచ్చని స్థానికులు భావిస్తున్నారు.

# రోడ్డు భద్రత - సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి డీసీపీ బి. రామ్ రెడ్డి

మంథని,మార్చి -14 నేటి శుభోదయ: ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక నృసింహ శివ కిరణ్ గార్డెన్ లో మంథని పోలీస్ లు పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగంఅనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ప్రవచనకర్త నాయక్ మహారాజ్, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా మంథని ఎస్ఐ రమేష్ ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.....మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం,శక్తిని క్రీడలు, చదువు, సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని,ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి




అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితులవుతున్నారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారును నడిపే సమయంలో సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలని, భారీ వాహనాలనుదాటేటప్పుడు జాగ్రత్తలుపాటించాలని చెప్పారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం,అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గతంలో తల్లిదండ్రులు అపరిచితులు ఇచ్చే చాక్లెట్లను తీసుకోవద్దని చెప్పేవారని, ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే లింకులు, మెసేజ్‌ల రూపంలో జరుగుతోందని వివరించారు. మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధా నం సాధ్యమవుతున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరస్థులకు కూడా అవకాశం కలుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, పోలీస్ సిబ్బంది, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## 9వ వార్డులో ప్రజా పాలన ప్రగతి- ప్రణాళిక కార్యక్రమము



మంథని, మార్చి -14 , నేటిశుభోదయ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో ఈ రోజు మంథని మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెం. 09 (మందాట, నడివీధి, లక్ష్మి నారాయణ స్వామి టెంపుల్ ఏరియా) లలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించిన స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక. ఈ కార్యక్రమములో మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలను పాలక వర్గ సభ్యులకు సమాచారం తెలిపిన తక్షమే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, జంబోజు శ్రీమతి, ఎల్లంకి వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బాధ లేకుండా చేస్తాం

### 04 వ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు



మంథని, మార్చి-14 నేటి శుభోదయ:మంథని మున్సిపల్ పరిధిలో కోతుల బాధ లేకుండా చేస్తామని 04వ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం 04 వార్డు పరిధిలో ప్రత్యేకంగా కోతులను పట్టడానికి బోన్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కోతుల సంచారం అధికంగా ఉండడంతో జనజీవనం ప్రశ్నార్థకమవుతుంది. గతంలో కన్నా కోతుల సంచారం అధికం కావడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు ఇచ్చిన మాట ప్రకారం శనివారం నాడు గంగాపురి ప్రభుత్వ పాఠశాలలో కోతులకు ప్రత్యేకమైన బోను ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఎలక్షన్ అనంతరం మంథని మున్సిపల్ ఆఫీసులో పత్రికా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డు కౌన్సిలర్లు కోతుల బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజల వద్ద వాగ్దానం చేశారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా మున్సిపల్ ఇందుకు సంబంధించిన సిబ్బందిని నియమించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా కోతుల కొరకు నియమించిన సిబ్బంది నిరంతరం మున్సిపల్ పరిధిలోని అన్ని వాడల్లో ఈ కార్యక్రమం చేయనున్నట్లు నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుంది.

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి. గ్రామ సర్పంచ్ భాసాన్ని బుచ్చిరెడ్డి.

### ఉప సర్పంచ్ మచ్చ అనిల్ కుమార్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 14:యాచారం మండల పరిధిలోని గున్ గల్ గ్రామానికి మండలంలోని అభివృద్ధి పనులలో భాగంగా అధిక మొత్తంలో కేటాయించినందుకు సంతోషంగా ఉంది అని గ్రామ సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ యాచారం మండలానికి రెండు కోట్ల 21 లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు విడుదల చేయడమైనది జరిగింది అని అన్నారు. గున్ గల్ గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, ముందు ముందు మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నేను తీర్చి దిద్దడానికి నా సహాయ శక్తుల పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గున్ గల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ముందుకు వచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు వార్డు నెంబర్లు మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు,సర్పంచ్ బాసాని బుచ్చి రెడ్డిఉప సర్పంచ్ మచ్చ అనిలకుమార్ వైస్ ఎంపీపీ కె శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ యాదవ్ ,మాజీ ఎంపీటీసీ యాదయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, గిర మోని సుదర్శన్ , వార్డు నెంబర్స్ పి సాయి కుమార్, చెంచాల మధుసుధన్ ,కుంటి లావణ్య ప్రేమ్ కుమార్, గొట్టం పద్మ, పంతగి సుగుణమ్మ, బుర్కి నవనీత శ్రీకాంత్ ,కొంగర సాయి చరణ్ ,సీనియర్ నాయకులు మచ్చ లక్ష్మణ్,బుర్కి అశోక్,కుంటి నరేష్ కుమార్, పి ఎస్ శ్రీకాంత్ ,పతంగి సురేష్ ,మన్నే రాజు, అదేవిధంగా అధికారులు శోభారాణి ఎంపీ ఓ తదితరులు మండల అధికారి సిబ్బంది అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖాద్వారా రైతులకు విత్తనాలు సరఫరా చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 14 :ఉద్యాన శాఖ ద్వారా వేసవిలో కూరగాయల దిగుబడి పెంచాలి అన్న ఉద్దేశంతో కూరగాయ విత్తనాలు (టమాట, చిక్కుడు, మిరప, సొరకాయ)0.20 గుంటలకి సరిపోయే విధంగా మినీ కిట్ రైతులకు100% సబ్సిడీ పై అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం భాగంగా లో షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ వివిధ గ్రామాల రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడుతున్న ఈ విత్తనాలను అందరూ రైతులు తీసుకొని ఈ వేసవి కాలం లో పండించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో వీ=ా స్మ్రుతీబ,మున్సిపల్ చైర్మన్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు , ఉద్యాన అధికారి,హిమ బిందు, ఉద్యాన విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు సంస్కృతి,సంప్రదాయాలను అలవర్చుకోవాలి

### సిద్ధార్థ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ జి.నాగయ్య

### కళాశాలలో ఆకట్టుకున్న టెక్ వైబ్స్ అన్యువల్ డే సెలబ్రేషన్స్

### విద్యార్థులను ఉర్రూతలూగించిన ప్రముఖ గాయకుల మధుర గానాలు




ఇబ్రహీంపట్నం( నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 14:హైదరాబాద్ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో ఉన్న సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో కళాశాలలో “టెక్ వైబ్స్ అన్యువల్ డే సెలబ్రేషన్స్ 2026” వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహంతో ఉల్లాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ జి.నాగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మొదటి, రెండో, మూడో మరియు తుదివ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో అత్యధిక మార్కులు సాధించినవారికి, అలాగే అత్యధిక హాజరు కలిగిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నాగయ్య మరియు కళాశాల ప్రిన్సిపాల్ పి.శేఖర్ బాబు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా



చైర్మన్ డాక్టర్ నాగయ్య మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక కార్యకలాపాలలో కూడా పాల్గొనాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించవచ్చని తెలిపారు. కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను సమాజానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వేడుకలకు వినోదాత్మక రంగు జోడిస్తూ సినీ నేపథ్య గాయని గీతా మాధురి, గాయకులు సాత్విక్ కొండూరి, గోవింద ఆచార్య పాల్గొని తమ మధుర గానంతో విద్యార్థులను అలరించారు. వారి పాటలకు విద్యార్థులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ డి ప్రదీప్ కుమార్, డైరెక్టర్ జి భగత్, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, కన్వీనర్లు పీ రఘు, కీర్తివర్ధన్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం మీద “టెక్ వైబ్స్ 2026” వేడుకలు కళాశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచి అందరికీ మరిచిపోలేని అనుభూతిని అందించాయి.

# మండల కేంద్రంలో పోచమ్మ గుడి ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీవో మనోహర్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మర్చి14.:సిరికొండ మండల కేంద్రంలో గల పోచమ్మ దేవాలయం ఆవరణంలో శుక్రవారం ప్రజల దాహార్తిని తీర్చడానికి సిరికొండ ఉపసర్పంచ్ గృమ శోభన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ఈ చలివేంద్రన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ప్రజపరిషత్ అధికారి కేఆర్ మనోహర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు ఈ చలివేంద్రాలను వినియోగించుకోవలని కోరారు. గ్రామప్రజలు,నాయకులు, యువకులు ఉపసర్పంచ్ శోభన్ కి అభినందనలు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు

**ఎంసిపిఎఫ్ అధ్యక్షులు డేవిడ్**



మంథని,మార్చి -14 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గంలో మైనారిటీ నిదులలో కాంపౌండ్ వాల్ పొందుకున్న దైవ సేవకులు మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో కృతజ్ఞతలు తెలుపుటకు ప్రతి మండలం నుంచి వచ్చి ఉన్నారు. నిధులు మంజూరు చేసిన మినిస్టర్ కు ప్రతి మండలం నుంచి వచ్చిన దైవ సేవకులు కృతజ్ఞతలు తెలుపుతూ చేసిన మేలుని జ్ఞాపకం చేసుకొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఎలాంటి మైనార్టీ నిధులు ఈ ప్రాంతంలోని దైవ సేవకులు పొందుకోలేదు. వచ్చిన ఈ విధుల పట్ల కొంతమంది దైవ సేవకులు విషపూరితమైన వ్యాఖ్యలు చేయటం అనుచితముగా ఉన్నది ఈ నిధులు దుర్వినియోగం అయినవని పత్రికా ప్రకటన చేయుటను బట్టి నియోజకవర్గ కమిటీగా ఎంసిపిఎఫ్ ఖండిస్తున్నాము. పొందుకున్న ప్రతి దైవ సేవకుడు గత 20 సంవత్సరాలుగా దేవుని సేవ చేయుచు దేవుని మీద ఆధారపడి ఉన్నారు. అందుకున్న ప్రతి దైవ సేవకుడు కాంగ్రెస్ పార్టీకి మరియు శ్రీధర్ బాబు కు నమ్మకం గా ఉండటం బట్టి ముందు వరసలో వారి యొక్క పేర్లు ఎంపిక చేయడం జరిగినది. తర్వాతి బడ్జెట్లో కూడా మిగిలిన సేవకులను ఎంపిక చేస్తామని మానివేయడం జరిగినది కాబట్టి ఇట్టి విషయాన్ని మనసును ఉంచుకొని విజ్ఞతతో ఉండగలరని దైవ సేవకులకు విన్నవించుకుంటున్నాం. ఇట్టి కార్యక్రమంలో ఎం సి పి ఎఫ్ అధ్యక్షులు డేవిడ్, ఉపాధ్యక్షులు జయరాజు కార్యదర్శి అశోక్ సహకార దర్శి జోషి, కోశాధికారి దైవ కృపాకర్ కమిటీ సభ్యులతో పాటు పలిమెల మండలం నుండి జక్కయ్య, పీటర్,మహాదేవూరు మండలం నుండి శాంతి కుమార్ ,చందు,పెద్ద సామ్యేలు రాజ్ కుమార్,కాటారం మండలం రవి ప్రసాద్,సురేష్,మహా ముత్తారం మండలం యోహాను సుందర్ రావు, మలహార మండలం నాగేశ్వరరావు, బోయాజ్ ముత్తారం మండలం నుండి సామ్యేల్, దైవ సేవకులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా

**కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 14 :షాద్ నగర్ పట్టణంలో ఎంపీడీఓ సమావేశం మందిరంలో షాద్ నగర్ మున్సిపలిటి చెందిన 20 లబ్ధిదారులకు రూ. 20 లక్షల22 వేల 320 రూపాయలు విలువ గల కల్యాణలక్ష్మి, కొందుర్గ్ ,చౌదరర్ గూడెం ,ఫరూఖ్ నగర్ మండలకు చెందిన 140 మంది లబ్ధిదారులకు, మెత్తం 160 మంది ఒక్క కోటి 60 లక్షల 18 వేల 560 రూపాయలు గల చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. 8ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. 8ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ తహసిల్దార్ నాగయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,కౌన్సిలర్లు శ్రావణి ,కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్(అప్పి), పెంటయ్య,బచ్చలి నరేష్, దిలీప్, మాధవులు యాదవ్, జయప్రకాష్, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, జిల్లేడు చౌదర్ గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రాజు ,వివిద గ్రామాల, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు..

# గుట్టలో వీరేందర్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 14 (నేటి శుభోదయ)స్వామివారి భక్తుడు సురేందర్ 54వ పుట్టినరోజు వేడుకలు యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలను వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద కేక్ కట్ చేసి అభిమానులు స్థానికులకు పంపిణీ చేశారు అనంతరం పెద్ద ఎత్తున స్థానికులు భక్తులకు అన్నదాన నిర్వహించారు ఈ సందర్భంగా వడ్లజి వెంకటేష్ మాట్లాడుతూ వీరేందర్ 54వ పుట్టినరోజులు గుట్టలో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు ఆయనకు సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిమ్మయ్య శ్రీకాంత్ రెడ్డి రాము సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 14 (నేటి శుభోదయ)ఈపీఎఫ్ ను రద్దుచేసి జిపిఎఫ్ గా మార్చాలని వినతి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపిన ప్రభుత్వ విప్ ఐలయ్య ఈ పి ఎఫ్ నుండి జీపీఎఫ్ కు మార్పు విషయంలో 1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ పి ఎఫ్ విధానంలో ఉండడం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం నిరంతర పెన్షన్ సౌకర్యం లేకపోవడం వల్ల కార్మికులు మరియు వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని వివరించారు. అలాగే వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు కూడా అధికమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగికి ఉండాల్సిన హక్కు అని కార్మికులు తెలిపారు. 1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ ఉద్యోగులను ఈ పి ఎఫ్ విధానం నుండి జీపీఎఫ్ విధానానికి మార్చి, వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అంశాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం వద్ద ప్రస్తావించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 1104 జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి , మీర్జా షకీల్ బేగ్, టి. రమేష్ రెడ్డి, బొట్ల రాజేశ్వర్, గుమ్మడి ఆంజనేయులు, బండపల్లి ఆంజనేయులు, బాబురావు, నానచర్ల నరసింహ, రాజమల్లయ్య, సత్తయ్య, ఉప్పలయ్య, కే. శ్రీనివాస్ మరియు విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్**

**క్రైస్తవ సమాజానికి పాటుపడుతున్న దీపక్ జాన్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి**

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్**



ఇబ్రహీంపట్నం( నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 14: క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్, ఐయంపీసీ చైర్మన్ రెవ్.డి.కరుణాకర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పాస్టర్ ఎం.విక్టర్ సన్నుత్, తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఐసీపీసీలో ఉన్న సమస్యలు, ముఖ్యంగా గ్రేవియార్డ్స్‌కు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్రైస్తవ సమాజ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. బీద విద్యార్థులకు స్టైఫండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, ఉపాధి కోసం లోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి చర్చికి చర్చి అలంకరణ కోసం రూ.30 వేలు, క్రిస్మస్ సందర్భంగా లవ్ ఫీస్ట్ నిర్వహణకు రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీసీ సర్టిఫికెట్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి స్వయంగా రెవిన్యూ అధికారులతో మాట్లాడి సర్టిఫికెట్లు అందేలా సహాయం చేస్తున్నామని ఆయన తెలిపారు. క్రైస్తవులపై లేదా చర్చిలపై దాడులు జరిగితే పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సమస్యలతో వచ్చే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా స్వాగతించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా రాబోయే రెండు మూడు నెలల్లో జీఓ జారీ చేసి అర్హులైన పేద క్రైస్తవులకు వ్యాపారం ప్రారంభించేందుకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రయాణ సౌకర్యం కోసం ఎలక్ట్రిక్ స్కూటర్లు, పాస్టర్లకు నెలసరి వేతనం అందించే అంశాలపై కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే రెండేళ్లలో క్రైస్తవుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద క్రైస్తవులను ఆర్థికంగా బలపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీపీసీ అధ్యక్షులు రెవ.కె.దినాకర్ మాట్లాడుతూ.. క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్ క్రైస్తవులకు ఒక దీపం, దిక్సూచి వంటివారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత పదవులు చేపట్టి పేద క్రైస్తవులకు మరిన్ని సేవలు అందించాలని దేవునికి ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీపీసీ కార్యదర్శి రెవ.ఆర్.దేవకుమార్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశంలో ప్రోటోకాల్ రగడ

**ఎమ్మెల్సీకి ప్రాధాన్యత లేకుండా చేసిన అధికార పార్టీ నాయకులు**

**ప్రతి పక్ష సభ్యులకు మైక్ ఇవ్వకపోవడంతో ఆగ్రహం**

**ప్రోటోకాల్ పాటించని కమిషనర్ తీరుపై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అసంతృప్తి**

**మున్సిపల్ కౌన్సిలర్లను మొదటి సమావేశం సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్ల ఆగ్రహం**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 14 :షాద్ నగర్ మున్సిపల్ మొదటి సమావేశం ప్రోటోకాల్ రగడకు దారితీసింది. ప్రోటోకాల్ పాటించని మున్సిపల్ కమిషనర్ సునీత తీరుపై ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. షాద్ నగర్ పురపాలక సంఘం ఆర్థిక సంవత్సరం 2026-2027 బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా సభలో సభ్యులు తమ పట్ల జరుగుతున్న ప్రోటోకాల్ సమస్యను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డు సభ్యులు ప్రజల చేత ఎన్నుకోబడిన వారని తమ వార్డులో ఉన్న సమస్యల పట్ల పూర్తి అవగాహన సభ్యులకు మాత్రమే ఉంటుందని,వారి వార్డులో ఉన్న సమస్యలకు సంబంధించిన పనులు చేయడానికి ప్రపోజల్స్ ను ఇతరులతో తీసుకోవడం సభ్యులను అవమానించినట్టేనని ఇకమీదట ప్రతి వార్డులో జరిగే ఎటువంటి పనికైనా గౌరవ సభ్యుల నుండి మాత్రమే వర్క్ ప్రపోసల్ తీసుకోవాలని ప్రోటోకాల్ ఉల్లంఘన జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిషనర్ పైనే ఉందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన గౌరవ సభ్యులకు వారి వార్డు సమస్యలను తెలియజేయడానికి సభలో మైకు ఇవ్వకపోవడం అభ్యంతరకరమని, రాబోయే సమావేశంలో గౌరవ సభ్యులు తమ సమస్యలను తెలియజేయడానికి వారికి మైక్ కేటాయించేలా చూడాలని సూచించారు.

**మైకు ఇవ్వకపోతే ఎందుకు..**

ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు మైకు ఇవ్వకుండా సమావేశం అయిపోయిందని ఎమ్మెల్యే, చైర్మన్ సభను ముగించడం సభా సంప్రదాయం కాదని బిఆర్ఎస్ కౌన్సిలర్లు సందారం అశోక్ యాదవ్, ఎస్పీ శివ తదితరులు పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఓవైపు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అవమానిస్తూ మరోవైపు తమ కూడా ప్రాధాన్యత లేకుండా చేశారని ఇలాంటి పరిస్థితులపై అధికారులు నిష్పక్షపాతంగా వివరించాల్సిన అవసరం ఉందని ఇకపై జరిగే కౌన్సిల్ సమావేశాల విషయంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా ప్రశ్నించక తప్పదని పేర్కొన్నారు. బడ్జెట్ విషయంలో సభ్యుల సూచన సలహాలు లేకుండా ఏకపక్షంగా సిద్ధం చేయడం కూడా సరికాదని పేర్కొన్నారు. మాట్లాడటానికి ఎమ్మెల్సీకి మైక్ ఇవ్వకపోవడం చాలా దారుణమని ఇలా అవమానించడం సరికాదని ఇలా చేస్తే ఉన్నతాధికారులకు పూర్తిస్థాయిలో కౌన్సిలర్లు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడిన మున్సిపల్ కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీరక్ష ఆరోగ్య యాత్ర గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమం



( నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 14: శ్రీరక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో "శ్రీరక్ష ఆరోగ్య యాత్ర" కార్యక్రమం ఖమ్మం జిల్లా బోనకల్ మరియు ముష్టికుంట్ల గ్రామాలలో విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా గ్రామ ప్రజలకు మధుమేహం (డయాబెటిస్), రక్తపోటు (హైపర్‌టెన్షన్), కాలేయం (లివర్) మరియు మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అలాగే ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు • R B S (Random Blood Sugar) •LFT (Liver Function Test) • RFT (Renal Function Test), వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు. డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు (+ఎ) గారి నాయకత్వంలో, శ్రీరక్ష ఆసుపత్రి



వైద్యులు మరియు సిబ్బంది గ్రామ వీధులలో పాదయాత్ర చేస్తూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. యాత్రలో భాగంగా గ్రామాల్లో నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు.

యాత్రలో వినిపించిన ముఖ్యమైన ఆరోగ్య నినాదాలు:

'ఆరోగ్యమైన కుటుంబమే నిజమైన సంపద", "మద్యం కాకుండా నీరు ఎక్కువగా తాగండి", "మధుమేహం మరియు రక్తపోటు పరీక్షలు తరచుగా చేయించుకోండి", 'కాలేయం మరియు కిడ్నీలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత", "పరాక్వాట్ విషాన్ని నిషేధించాలి ప్రాణాలను కాపాడాలి", "పంటలపై వాడే పరాక్వాట్ విషం చివరికి మన భోజన పాత్రలోకి వస్తుంది జాగ్రత్త!", ఈ సందర్భంగా డాక్టర్ జి.వి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుంటే అనేక తీవ్రమైన వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అలాగే పరాక్వాట్ వంటి ప్రమాదకరమైన విష రసాయనాల వల్ల కాలేయం, కిడ్నీలు మరియు ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం కలుగుతుందని, అందువల్ల ప్రభుత్వం దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని పరాక్వాట్‌ను నిషేధించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీరక్ష ఆసుపత్రి 100 గ్రామాల్లో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరియు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తుందని తెలిపారు. జారీ చేసిన వారు: శ్రీరక్ష ఆసుపత్రి నెహ్రూ నగర్, ఖమ్మం 70024 10024 / 9246947771.



# కందకుర్తి పుష్కర ఘాట్ ను సందర్శించిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 14 నేటి శుభోదయ రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.వచ్చే ఏడాది 2027లో జూన్ 26వ తేదీ నుంచి జులై 07వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి,చేపట్టాల్సిన పనుల గురించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.గోదావరి,మంజీర,హరిద్ర నదుల కలయికతో త్రివేణి సంగమంగా ప్రసిద్ధి గాంచిన కందకుర్తి ప్రాంతానికి పుష్కర స్నానాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు.గత పుష్కరాలను బట్టి చూస్తే ఈసారి కూడా ప్రతి రోజు సగటున రెండు లక్షల మంది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎక్కడ కూడా అసౌకర్యాలు ఏర్పడకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా పక్కాగా పనులు జరిపించాలని అధికారులను ఆదేశించారు.వాహనాల పార్కింగ్,మరుగుదొడ్లు,తాత్కాలిక గదులు,భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి,షామియానాలు,దుస్తులు మార్చుకునే గదులు వంటివి అందుబాటులో ఉండాలన్నారు.వీఐపీ,వీవీఐపీల కోసం కొత్తగా మరో ఘాట్ నిర్మించాలని సూచించారు.అన్ని ఘాట్ల వద్ద భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా రేయిలింగ్,రక్షణ కంచె ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు.కాగా,పుష్కర ఘాట్ వద్ద అవసరమైన వాటికి పెయింటింగ్ చేయించి ఆకట్టుకునే రీతిలో పరిసరాలను ఆకర్షణీయంగా,అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.భక్తుల నుండి ఏ చిన్న ఫిర్యాదుకు సైతం ఆస్కారం లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు.ప్రధాన మార్గం నుండి పుష్కర ఘాట్ల వరకు రోడ్డు వెడల్పు,మరమ్మతులు జరిపించాలని అన్నారు.అవసరమైన చోట కల్వర్టులు,వంతెనల నిర్మాణాలు కూడా జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చేపట్టాల్సిన ప్రతి పనిని గుర్తిస్తూ సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**యాచారం గ్రామ సర్పంచ్ అనిత శరణం ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకట్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 14:యాచారం మండల పరిధిలోని శ్రీ తిరుమల గుట్టపైన పద్మావతి అలివేలుమంగ శ్రీ వెంకటేశ్వర రథోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జరిగే వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని భక్తులు స్వామివారినీ రథం పైన ఉంచి గుట్టపైన రథాన్ని లాగడం దేవుడిని రథంపై ఉంచి రథోత్సవాన్ని పెద్ద ఎత్తున చేయడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున కదలి వచ్చి వెంకటేశ్వర రథోత్సవాన్ని తిలకించి, సంతోషంతో నచ్చిన దేవుడిని గోవిందా గోవిందా అనే నామస్మరణతో కేరింతలు కొడుతూ రథాన్ని ఉత్సాహంగా ఈ బ్రహ్మోత్సవాన్ని నడిపించారు. వెంకటేశ్వర స్వామి కోరిన కోరికల్ని భక్తులకు అనేక విధాలుగా అనేక పద్ధతుల్లో వారి యొక్క మనస్సులో ఉన్నటువంటి కోరికల్ని తీరుస్తారని ఆలయ కమిటీ చైర్మన్ యాచారం గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆయన కోరుకున్నారు. అదేవిధంగా ఈ జాతరలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు యువకులు వెంకటేశ్వర రథోత్సవాన్ని తిలకించి అనంతరం ఊర్లో ఉన్న దేవాలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, కేశ మోని బుచ్చయ్య గౌడ్ తదితర ఆలయ కమిటీ సభ్యులు ప్రధాని గుంజుతో దేవుడు యొక్క అనుభూతిని పొందారు.

# పారిశుద్ధ్య పై దృష్టి సారించాలి

**కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ**



ఖమ్మం, నేటి శుభోదయ :::పారిశుద్ధ్య పై దృష్టి సారించాలి అని ఖమ్మం నగర పాలక సంస్థ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం డివిజన్ కార్పొరేటర్ ఉదయం 5 గంటలకు పారిశుద్ధ్య కార్మికుల హాజరు పరిశీలించి , క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని, బాధ్యతగా వ్యవహరించాలని, డివిజన్ పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, డివిజన్ జవాన్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.